ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
06-04-2025 ఆదివారం | పేజీలు-6 | హైదరాబాద్
ekaburu.com






3లో

నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే: రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు దేశం



2లో

తమిళ జాలర్లు, బోట్లను విడిచిపెట్టండి శ్రీలంకను కోరిన



2లో

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే 'జమిలి'?.. నిర్మల సీతారామన్ క్లారిటీ

# కంచె గచ్చిబౌలిలో భూముల వివాదం
# ఫేక్ వీడియోలపై సీఎం సమీక్ష



- కంచ గచ్చిబౌలి భూముల అభివృద్ధి: గత 25 సంవత్సరాలలో అనేక ప్రాజెక్టులు, కానీ ఇప్పుడు వివాదం
- ఏఐతో సృష్టించిన ఫేక్ కంటెంట్: సమాజంపై ప్రభావం
- రాష్ట్ర ప్రభుత్వం, కోర్టుకు ఆదేశాలు: ఫేక్ కంటెంట్‌పై విచారణ
- సోషల్ మీడియాలో విస్తరించిన అబద్ధాలు: కిషన్ రెడ్డి మరియు
- ప్రముఖులపై విమర్శలు
- ఫేక్ వీడియోలు, ఫోటోలు: సోషల్ మీడియాలో గందరగోళం
- సృష్టించిన ఏఐ కంటెంట్ఏ ఐతో సృష్టించిన ఫేక్

కోర్టుల్లో కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివాదం ఎందుకు ఏర్పడింది. కోర్టులు ఏం చెప్పాయనే విషయాలపై సీఎం ఆరా తీశారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో గత పాతికేళ్లుగా అనేక ప్రాజెక్టులు నిర్మించారని, గతంలో ఎన్నడూ వివాదాలు, ఆందోళనలు లేవని అధికారులు సీఎంకు వివరించారు. అపార్టుమెంట్లు, ప్రైవేట్ భవనాలతో పాటు ఐఎస్‌బీ, ట్రిపుల్ ఐటీ, గచ్చిబౌలి స్టేడియం నిర్మించారని, అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం వంటి వివాదాలు రాలేదని చెప్పారు. అదే సర్వేనంబరులోని 400 ఎకరాలపైనే ఇప్పుడు ఎందుకింత వివాదం తలెత్తుతోందనే కోణంలో సమావేశంలో చర్చ జరిగింది. 2లో



## బాబూ జగ్జీవన్ రామ్ కు సీఎం రేవంత్ రెడ్డి నివాళి..!

మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కు సీఎం రేవంత్ రెడ్డి నివాళిలు అర్పించారు. డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బషీర్ బాగ్ లో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇక ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ వి. హనుమంత రావు, అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

2లో



# భూములు అమ్మకపోతే రాష్ట్రాన్ని నడపడం కష్టమన్న పరిస్థితికి తీసుకొచ్చారు

**బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం - బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ సభపై సుధీర్ఘ చర్చ - ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల నేతలతో మంతనాలు**

**ఈ కబురు:**

కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు రాష్ట్రంపై, ప్రజలపై ప్రేమ లేదని వారికి ఉన్నదంతా అధికారం, పదవుల కోసం తాపత్రయం తప్ప ఇంకోటి కాదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రాష్ట్రానికి మంచి చేయాలని చేయాలని వారికి ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. ఎర్రవల్లిలోని నివాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ సభ విషయమై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రజతోత్సవ కార్యక్రమాలు, వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్ని నియోజకవర్గాల నుంచి వచ్చే నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల కోసం సరిపడా ఏర్పాటు చేయాలని సూచించారు.

పార్టీ పరంగా బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ తెలిపారు. వార్షికోత్సవం తర్వాత సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, తదితర అంశాలపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. సుదీర్ఘకాలం రాష్ట్రం కోసం ఉద్యమించిన బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రయోజనాలు ముఖ్యమని, అందుకే అద్భుతంగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం నష్టపోతోందని తరువాయి 2లో

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల త్వరగా పూర్తి చేయండి : ఉత్తమ్

2లో





## అర్ధరాత్రి సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన

**అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని, కేసులు ఎత్తివేయాలని డిమాండ్ భూముల హక్కుల కోసం హైకోర్టు ఆశ్రయించాలని యాజమాన్యానికి సూచన**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
వివాదాస్పద భూములపై సుప్రీంకోర్టు స్టే విధించినా సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళనలు ఆగలేదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలంటూ ఉద్యమించిన విద్యార్థుల మీద పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం అర్ధరాత్రి యూనివర్సిటీ విద్యార్థులు తరువాయి 3లో

## లొంగిపోయిన 86 మంది మావోయిస్టులు

**పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు.**

**ఈ కబురు,కొత్తగూడెం:**
పెద్ద సంఖ్యలో మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట 86 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పోలీసు బెటాలియన్ కార్యాలయంలో కొత్తగూడెం మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో వీరంతా లొంగిపోయారు.wఅనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లొంగిపోయిన మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారని తెలిపారు. వీరిలో 66 మంది పురుషులు, 20 మంది మహిళా మావోయిస్టులు ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమంలో భాగంగా వీరంతా లొంగిపోయినట్లు ఐజీ పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి తక్షణ సాయం కింద రూ. 25 వేలు అందజేయనున్నట్లు తెలిపారు

## రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం: శ్రీధర్ బాబు

**పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవే త్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు.**



**ఈ కబురు, హైదరాబాద్:**
పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం(జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన "ఇండియా లాటిన్ అమెరికా, కరీబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు.

వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు 3లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చెప్పినా..
## అవి మోదీ బియ్యమే


**రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.**



**ఈ కబురు,హైదరాబాద్:**
రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రధాని మోదీ ఫొటో ఉన్న ఫ్లెక్సీలు పెడితే చింపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చెప్పినా.. అవి మోదీ బియ్యమే అని 3లో

## 'ఆర్థిక విప్లవం'.. సవాళ్లు ఎదురైనా విజయం మనదే

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. సుంకాల పరిణామాలను 'ఆర్థిక విప్లవం'గా పేర్కొన్నారు.**



**ఈ కబురు, వాషింగ్టన్:**
ప్రపంచ దేశాలపై అమెరికా ప్రతీకార సుంకాల కొరడా ఝుళిపించిన విషయం తెలిసిందే. చైనా, భారత్ సహా అనేక దేశాలపై టారిఫ్‌లు విధించింది. తమపై విధించిన 34 శాతం ప్రతీకార సుంకాల విషయంలో బీజింగ్ సైతం దీటుగా స్పందించింది. అగ్రరాజ్యం 3లో

మావోయిస్టులు ఆయుధాలు వీడండి..

## బస్తర్‌లో అమిత్ షా

**గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలిసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు.**

**ఈ కబురు:**
మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో పర్యటిస్తున్న ఆయన.. రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని అమిత్ షా ఉద్ఘాటించారు.

''బస్తర్‌లో బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు కూడా మాలో భాగమే. ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డం పెట్టుకొని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరు'' అని అమిత్ షా పేర్కొన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగమైన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు.

**50 ఏళ్లుగా అభివృద్ధికి దూరం..**
50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరమైందన్న అమిత్ షా.. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే నిశ్చయంతో ప్రధాని మోదీ ఉన్నారని చెప్పారు. అయితే, స్థానికులు వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్ కార్డులు, ఆరోగ్య బీమా పొందినప్పుడే ఇది సాధ్యమవుతుందన్న ఆయన.. నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక మావోయిస్టురహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు.

## భూములు అమ్మకపోతే రాష్ట్రాన్ని నడపడం కష్టమన్న పరిస్థితికి తీసుకొచ్చారు

మొదటి పేజీ తరువాయి

అన్నారు. ఇప్పుడు రాష్ట్రం నష్టపోతోందన్న ఆయన, జీఎస్టీ వృద్ధి రేటులో రాష్ట్రం చివరి స్థానంలో ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయిందని, ప్రభుత్వ అసమర్థ విధానాలే ఇందుకు కారణమని కేసీఆర్ ఆరోపించారు. భూములు అమ్మకపోతే రాష్ట్రాన్ని నడపడం కష్టమన్న పరిస్థితికి తీసుకొచ్చారని, కాంగ్రెస్ అధిష్టానానికి కూడా వారు ఇదే విషయాన్ని చెప్పినట్లు సమాచారం అని కేసీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సరిగ్గా అమలు చేయలేని ఈ ప్రభుత్వం కొత్తవాటిని ఎలా చేస్తుందని అన్నారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు, నీటి కొరత ఉందని ఈ ఏడాది వర్షాలు బాగా పడ్డప్పటికీ కూడా ప్రభుత్వ వైఫల్యంతో కొరత ఏర్పడే పరిస్థితి వచ్చిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకత పెరుగుతోంది : ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతోందని కేసీఆర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా పూర్తిగా విఫలమైందని, ప్రజలకు కొత్తగా చేసింది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. అమెరికా తీసుకుంటున్న నిర్ణయాలకు కేంద్రం ధీటుగా స్పందించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీకి అవకాశం లేదని అన్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రజలు పోల్చుకుంటున్నారని కేసీఆర్ తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించేవారు? ఏ మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు? ప్రస్తుత ఎమ్మెల్యేల వ్యవహార శైలి ఎలా ఉంది? ఏం చేస్తున్నారు? అన్న విషయమై ప్రజలు గమనిస్తున్నారని కేసీఆర్ అన్నారు.

ఈ సమావేశంలో పాలేరు, షాద్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, తదితర నియోజకవర్గాలను ప్రస్తావించినట్లు తెలిసింది. కచ్చితంగా భవిష్యత్తు బీఆర్ఎస్ దేనని, మంచి చేసిన తమను ప్రజలు ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నేతలందరూ ప్రజల మధ్యే ఉంటూ కష్టపడాలని చూస్తుండగానే రెండేళ్ల కాలం గడిచిపోతుందని అన్నారు. పార్టీని వీడిన ఎమ్మెల్యేలను మళ్లీ తీసుకోవాలా.. వద్దా? అని కేసీఆర్ నేతల అభిప్రాయం అడిగారు. వెళ్లిన వారిని మళ్లీ వెనక్కు తీసుకోవద్దని నేతలు తెలిపారు. ఇవాళ్టితో జిల్లాల వారీగా సమావేశాలు పూర్తయ్యాయి.



వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే 'జమిలి'?..

## నిర్మలా సీతారామన్ క్లారిటీ

**2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలతో ఈ భారీ వ్యయం ఆదా అవుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.**

**ఈ కబురు:**
జమిలి ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓ ప్రచారాన్ని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తోసిపుచ్చారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల సమయంలో వీటిని అమలు చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. చెన్నైలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో దాదాపు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, జమిలి ఎన్నికలతో ఈ భారీ వ్యయం ఆదా అవుతుందన్నారు.

**2034 తర్వాతే..**
''పార్లమెంటు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. దేశ జీడీపీలో 1.5శాతం పెరుగుదల కనిపిస్తుంది. విలువ పరంగా చూస్తే.. ఆర్థిక వ్యవస్థకు రూ.4.5లక్షల కోట్లు చేకూరుతాయి. జమిలి ఎన్నికల వల్ల కలిగే ప్రయోజనానికి ఇదో ఉదాహరణ'' అని కేంద్ర మంత్రి చెప్పారు. కొన్ని పార్టీలు దీనిపై అసత్య ప్రచారాలు చేస్తూ.. గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. 2034 తర్వాతే ఇవి అమలు అవుతాయని, ఇప్పుడు వాటికి పునాది మాత్రమే పడిందన్నారు.

**ఎప్పటి నుంచో...**
''ఈ విధానంపై గతంలో అనేకసార్లు చర్చలు జరిగాయి. కేవలం నరేంద్ర మోదీ మాత్రమే దీన్ని తీసుకురాలేదు. 1960 నుంచి ఇది ఉనికిలో ఉంది. దీన్ని గుడ్డిగా వ్యతిరేకించే బదులు.. దాని ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని మద్దతిస్తే దేశం మరింత పురోగతి సాధిస్తుంది'' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. డీఎంకే దివంగత నేత కరుణానిధి కూడా దీనికి మద్దతిచ్చారని.. కానీ, ఆయన కుమారుడు, ప్రస్తుత సీఎం (ఎంకే స్టాలిన్) మాత్రం దీన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. ఇది ఏ ఒక్కరి ప్రాధాన్య ప్రాజెక్టు కాదని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిందని స్పష్టం చేశారు.

# బాబూ జగ్జీవన్ రామ్ కు సీఎం రేవంత్ రెడ్డి నివాళి..!

**ఈ కబురు:**
అటు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సేవలను స్మరించుకున్నారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. సామాజిక న్యాయం కోసం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కృషి ఆదర్శనీయం అన్నారు. సమ సమాజం కోసం మనందరం పనిచేయడమే వారికి అందించే ఘన నివాళి అర్పించారు. స్వాతంత్ర సమరయోధునిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని కేసీఆర్ కొనియాడారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు.

**మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కు సీఎం రేవంత్ రెడ్డి నివాళి..**
డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బషీర్ బాగ్ లో ఆయన విగ్రహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం...



# కంచె గచ్చిబౌలిలో భూముల వివాదం

# ఫేక్ వీడియోలపై సీఎం సమీక్ష



మొదటి పేజీ తరువాయి

ఫేక్ వీడియో ప్రచారం : హెచ్‌సీయూ భూములు లాక్కున్నట్లు సోషల్ మీడియాలో కృత్రిమంగా సృష్టించడం వల్లే గందరగోళం తలెత్తిందని సమావేశంలో ఆందోళన వ్యక్తమైంది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్లోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు తెలిపారు.

ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని వివరించారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా రండన్ లంటి వారు కూడా ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఫేక్ వీడియో మొదట పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ ఝా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలగించి క్షమాపణలు చెప్పారని, అయితే ప్రముఖులు ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు.

ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణ : గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని సమావేశంలో ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే తీరుగా పాకిస్తాన్, చైనా సరిహద్దుల వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఆందోళన వ్యక్తమైంది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టును కోరాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## తమిళ జాలర్లు, బోట్లను విడిచిపెట్టండి

## శ్రీలంకను కోరిన ప్రధాని మోదీ

**శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే, ప్రధాని మోదీ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా తమిళ జాలర్ల అంశం ప్రస్తావనకొచ్చింది.**

**ఈ కబురు:**
శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తమిళ జాలర్ల సమస్యను లేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే వద్ద ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళ జాలర్లను వెంటనే విడుదల చేయాలని, వారి పడవలను విడిచిపెట్టాలని కోరారు. రెండు దేశాల మధ్య ఎన్నో ఏళ్లుగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపే దిశగా తాజా పర్యటనలో చర్చలు జరిగాయి .

మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికే ఉందని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం పలుమార్లు వెల్లడించింది. మోదీ శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల దీనిపై అభ్యర్థనలు చేసిన సంగతి తెలిసిందే. కచ్చతీవు వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ తెలిపారు. తమ రాష్ట్ర మత్స్యకారులను భారతీయ జాలర్లుగా కేంద్రం చూడాలన్నారు. కచ్చతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమన్నారు. 2010 తర్వాత శ్రీలంక భారత్ మధ్య జాలర్ల అంశంపై చర్చలు జరపలేదన్నారు. ఈ క్రమంలోనే తాజాగా మోదీ దీనిపై అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**మయన్మార్‌కు క్వాడ్ దేశాలు ఆపన్నహస్తం**
ప్రధాని మోదీకి 'శ్రీలంక మిత్ర విభూషణ'..
ప్రధాని మోదీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేసింది. ద్వీపదేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే 'శ్రీలంక మిత్ర విభూషణ' పురస్కారాన్ని అందజేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని ఆ దేశంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. థాయ్‌లాండ్‌లో



బిమ్‌స్టెక్ సదస్సు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం ప్రధాని మోదీ నేరుగా అక్కడకు చేరకున్నారు. బండారునాయకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగిన ఆయనను లంక ప్రభుత్వం ఘనంగా స్వాగతించింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద అధ్యక్షుడు సంప్రదాయ పద్ధతుల్లో ఆహ్వానం పలికారు. ఇరుదేశాల మధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం నిలిచింది.

ఇక రెండు దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సంతకాలు జరిగాయి. ట్రింకోమలీని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేయడం, శ్రీలంక తూర్పు ప్రాంతానికి భారత్ గ్రాంట్ అందించడం వంటి ఒప్పందాలు జరిగాయి. అలాగే ఇద్దరు నేతలు సాంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోదీ మాట్లాడుతూ.. ''2019లో జరిగిన ఉగ్రదాడి, కొవిడ్ మహమ్మారి, ఇటీవలి ఆర్థిక సంక్షోభం.. ఎలాంటి క్లిష్టసమయంలో అయినా భారత్ శ్రీలంక వెంట ఉంది. రెండు దేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఈ దిశగా జరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నాం. మత్స్యకారుల సమస్యపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చాం. శ్రీలంక ప్రభుత్వం తమిళ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశిస్తున్నాం. భారత ప్రయోజనాల విషయంలో అధ్యక్షుడు సానుకూలంగా స్పందిస్తున్నందుకు కృతజ్ఞతలు'' అని తెలిపారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించనివ్వబోమని ఆ దేశాధ్యక్షుడు వెల్లడించారు. క్లిష్ట సమయాల్లో న్యూదిల్లీ అందిస్తోన్న సహకారం ఎంతో విలువైనది అని పేర్కొన్నారు.



## పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల త్వరగా పూర్తి చేయండి: ఉత్తమ్

**పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.**

**ఈ కబురు,హైదరాబాద్:**
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మొదటి దశను డిసెంబరు లోపలే పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్‌కుమార్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. నార్లాపూర్, ఏదుల జలాశయాల మధ్య రెండో ప్యాకేజీని త్వరగా పూర్తి చేస్తామని ఉత్తమ్ తెలిపారు. కాలువల పనులను తక్షణమే చేపట్టి అక్టోబర్ వరకు పూర్తి చేస్తామన్నారు.

''నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెణ జలాశయాల పనులన్నీ పూర్తి చేస్తాం. డిసెంబర్ వరకు పనులు పూర్తి చేసి 50 టీఎంసీలు నిల్వ చేస్తాం. సబ్ స్టేషన్ల పనుల కోసం ట్రాన్స్‌కోకు రూ.262 కోట్లు విడుదల చేశాం. జులై నెలలో పంపుల డ్రై రన్ చేపడతాం. జూరాల ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించాం'' అని ఉత్తమ్ తెలిపారు.

# హౌస్ కీపింగ్ మహిళపై లైంగిక దాడి...

**నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

సాఫ్ట్వేర్ కంపెనీలో హౌస్ కీపింగ్ ఉద్యోగం చేస్తున్న మహిళపై అదే సంస్థలో ప్యాంట్రీబాయ్ గా పనిచేస్తున్న వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనపై బాధితురాలి నుంచి ఫిర్యాదు అందుకున్న గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బాధిత మహిళ, ఆమె భర్త నగరానికి బ్రతుకుతెరువు నిమిత్తం వలస వచ్చి నానక్ రాంగూడ ఐటీ కారిడార్ లో నివాసం ఉంటూ స్థానికంగా ఉన్న ఓ సాఫ్ట్వేర్ సంస్థలో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్నారు. కాగా గత నెల మార్చి 4వ తేదీన అదే సంస్థలో ప్యాంట్రీ బాయ్ గా పని చేస్తున్న అస్సాం కు చెందిన సృజల్ బాధితురాలికి ఫోన్ చేసి కింద అంతస్తుకు రావాలని సూచించాడు. అక్కడికి వెళ్లిన మహిళను నోరు మూసి వాష్ రూమ్ లోపలికి లాక్కెళ్ళిన సృజల్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని కొన్ని రోజుల తర్వాత బాధితురాలు తన భర్తకు చెప్పడంతో మార్చి 31వ తేదీన భర్తతో కలిసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేసింది. ఘటన అనంతరం బాధితురాలికి ఫోన్ చేసి బెదిరించడంతో పిర్యాదు చేసేందుకు బయపడినట్లు బాధితురాలు పిర్యాదులో పేర్కొంది. బాధితురాలి పిర్యాదుపై కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత చెప్పినా..
# అవి మోదీ బియ్యమే

మొదటి పేజి తరువాయి

అన్నారు. ''ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేటలో భాజపా కార్యకర్తలు ప్రధాని మోదీ ఫొటోతో ఉన్న ఫ్లెక్సీ పెడితే.. పోలీసుల సాయంతో చింపేయిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకోండి.. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ప్రధాని ఫొటో పెట్టండి. ఎందుకంటే బియ్యానికి డబ్బులిచ్చేది కేంద్రమే కాబట్టి. కాంగ్రెస్ ప్రభుత్వం కాస్త విజ్ఞతతో వ్యవహరించాలి. బియ్యం విషయంలో రాష్ట్రం వాటా ఏమైనా ఉంటే చెప్పండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. భారాస అధికారంలో ఉన్నప్పటినుంచీ లబ్ధిదారులకు సన్నబియ్యం ఇవ్వాలని భాజపా డిమాండ్ చేస్తూనే ఉంది. ఇన్నేళ్లకు ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడం మొదలుపెట్టారు'' అని బండి సంజయ్ అన్నారు.

# 'ఆర్థిక విప్లవం'.. సవాళ్లు ఎదురైనా విజయం మనదే

మొదటి పేజి తరువాయి

నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. ఈ పరిణామాల నడుమే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిణామాలను 'ఆర్థిక విప్లవం'గా పేర్కొన్న ఆయన.. ఇది సవాళ్లతో కూడుకున్నదని, చివరకు విజయం మనదేనంటూ అమెరికన్లతో అన్నారు.

# రైతులను వ్యాపారవేత్తలుగా మారుస్తాం: శ్రీధర్ బాబు

మొదటి పేజి తరువాయి

పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్నిరకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.



# నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులే: రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లును పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాస్తోందని.. రాజ్యాంగానికి విరుద్ధమని ప్రతిపక్షాలు ముక్త కంఠంతో విమర్శిస్తున్నాయి. ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, మహ్మద్ జావేద్ మరొ అడుగు ముందుకేసి వక్ఫ్ సవరణ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇలా వక్ఫ్ సవరణ బిల్లు అంశం వాడీవేడీగా ఉన్న క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు.

''భారత దేశంలో అతిపెద్ద భూస్వాములు కాథలిక్ సంస్థలే.. దాదాపు 7 కోట్ల హెక్టార్ల భూమిని ఆ సంస్థలు కలిగి ఉన్నాయి. క్యాథలిక్ సంస్థలు అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయి' అని ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన ఆర్గనైజర్ వైబ్‌సైట్ కథనం ప్రచురించింది. ఈ కథనాన్ని లక్ష్యంగా చేసుకుని బీజేపీ దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ విమర్శలు ఎక్కుపెట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా ముస్లింలపై దాడి చేశారు.. ఇక ఆర్ఆర్ఎస్ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవ సమాజమే కావచ్చని రాహుల్ గాంధీ ఆరోపించారు.

''వక్ఫ్ బిల్లు ముస్లింలపై దాడి చేస్తుందని చెప్పా. ఇప్పుడు ఆర్ఎస్ఎస్ మరో వర్గాన్ని (క్రైస్తవ) లక్ష్యంగా చేసుకుంది. దానికి ఆర్గనైజర్ కథనమే ఒక ఉదాహరణ. ఆర్ఎస్ఎస్ క్రైస్తవుల వైపు దృష్టి సారించడానికి ఎక్కువ సమయం పట్టలేదు. అటువంటి దాడుల నుండి మన ప్రజలను రక్షించే ఏకైక అస్త్రం రాజ్యాంగం. దానిని రక్షించడం మన సమిష్టి విధి'' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ చెన్నితల కూడా ఆర్గనైజర్ కథనంపై స్పందించాడు. ఈ కథనాన్ని "దుర్భరమైనది" ఆయన అభివర్ణించాడు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ కాథలిక్ సంస్థల యాజమాన్యంలోని ఆస్తులను నియంత్రించడమేనని ఆరోపించారు. బీజేపీ నెక్స్ట్ టార్గెట్ క్రైస్తవులేనని వక్ఫ్ బిల్లు ఆమోదం సమయంలోనే కాంగ్రెస్ నేతలు, రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు.

## అర్ధరాత్రి సెంట్రల్ యూనివర్సిటీలో
# విద్యార్థుల ఆందోళన





ర్యాలీ నిర్వహించారు. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సౌత్ క్యాంపస్ వరకు కొనసాగింది. అనంతరం తిరిగి సరోజినీ నాయుడు స్కూల్ వరకు కొనసాగి, అక్కడ సమావేశమైన విద్యార్థులు తమ డిమాండ్లను వివరించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం ఉద్యమించిన విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని, అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని కోరారు. యూనివర్సిటీ భవిష్యత్తు కోసం ఉద్యమించిన విద్యార్థుల మీద పోలీసులు అక్రమ కేసులు పెట్టారని, వెంటనే పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు యూనివర్సిటీ కోసం భూములను కేటాయించి.. దశాబ్దాలు గడుస్తున్నా యాజమాన్య హక్కులు బదులాయించని రాష్ట్ర ప్రభుత్వంపై వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం హైకోర్టులో పిటిషన్ వేయాలని సూచించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో పలు విద్యార్థి సంఘాలు, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం చెట్లను నరికివేసిన ప్రాంతంలో మృతి చెందిన జింక కళేబరాల ఫోటోలు విద్యార్థులు సోషల్ మీడియాలో విడుదల చేయడం సంచలనంగా మారింది.

# జిన్‌పింగ్ నంబర్ 2 ఏమయ్యారు..?

**జిన్‌పింగ్ కు అత్యంత సన్నిహితుడైన సైన్యాధికారి గత కొన్ని వారాలుగా కనిపించడం లేదు. చైనాలో ఆయన అదృశ్యం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.**

**ఈ కబురు:**

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పారిశ్రామిక వేత్తల నుంచి మంత్రుల వరకు చాలా మంది అదృశ్యమవుతున్నారు. కీలకమైన అధికారిక సమావేశాల్లో అకస్మాత్తుగా వారు కనిపించకపోవడం షరా మామూలైంది. ఈక్రమంలో జిన్‌పింగ్ నంబర్ 2 అయిన హీ వీడాంగ్ ఇటీవలకాలంలో జరిగిన కీలక కార్యక్రమాల్లో కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

ఇటీవల చైనా సైన్యానికి సంబంధించి జరిగిన ఓ కార్యక్రమంలో మిలిటరీ పెద్దలు అంతా పాల్గొన్నారు. ర్యాంకులు వారీగా ఒకరితర్వాత ఒకరు ప్రభుత్వ మీడియా ప్రసారంలో కనిపించారు. కానీ హీ వీడాంగ్ జాడ మాత్రం లేదు. చైనా సైన్యం పీపుల్స్ లిబరేషన్



ఆర్మీ ని నియంత్రించే అత్యంత శక్తివంతమైన సెంట్రల్ మిలిటరీ కమిషన్ కు వీడాంగ్ వైస్‌ఛైర్మన్. దానికి జిన్‌పింగ్ ఛైర్మన్. అధ్యక్షుడికి ఆయన అత్యంత సన్నిహితుడు. అలాంటి వ్యక్తి మార్చి నెల నుంచి జరిగిన పలు కీలక కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో ఆయన్ను అరెస్టు చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. సైనిక సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణలపై ఆయనతో పాటు పలువురు సైనికాధికారుల్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో చైనా విదేశాంగమంత్రి, రక్షణమంత్రిగా పనిచేసినవారు కూడా అదృశ్యమైన సంగతి తెలిసిందే.

2012లో అధికారం చేపట్టిన తర్వాత చైనా కమ్యూనిస్టు పార్టీలోని అన్ని శ్రేణుల్లో అవినీతిని సమూలంగా నిర్మూలించడానికి అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. హోదాతో సంబంధం లేకుండా లక్షలాది మంది అధికారులు దర్యాప్తును ఎదుర్కోవాల్సి వచ్చింది. ముఖ్యంగా 2012 నుంచి 2022 మధ్య దాదాపు 50లక్షల మంది అధికారులు దర్యాప్తును ఎదుర్కోగా.. వీరిలో 47లక్షల మంది దోషులు తేలినట్లు అమెరికా మద్దతు ఉన్న ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ సంస్థ తెలిపింది.

అదే సమయంలో జిన్‌పింగ్ కుటుంబానికి మాత్రం గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలు అందాయని కొన్ని నిఘా వర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ అమెరికాకు చెందిన 'రేడియో ఫ్రీ ఏషియా' అనే మీడియా సంస్థ సంచలన కథనం వెలువరించింది. రాజకీయ సంబంధాలు ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో వారు లబ్ధి పొంది ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వంలో ఉన్నత పదవుల్లో ఉన్నవారితో అనుబంధం ఉండటంతో అధ్యక్షుడి బంధువుల పెట్టుబడులకు ప్రయోజనం చేకూరి ఉండొచ్చని తెలిపింది. జిన్‌పిగ్ కుటుంబం, బంధువుల చేతుల్లో మిలియన్ డాలర్ల విలువ చేసే వ్యాపార సామ్రాజ్యాలు, ఆర్థిక పెట్టుబడులు ఉన్నాయని పేర్కొంది.

## ఏడాది క్రితం ప్రభుత్వ స్థలం...
# నేడు ప్లాటుగా మారిన వైనం

**గచ్చిబౌలి సిద్దిక్ నగర్ లో ప్రభుత్వ స్థలం కబ్జా అక్రమంగా బోరు వేసి నిర్మాణ పనులకు సిద్ధమైన కబ్జాదారులు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

సరిగ్గా తొమ్మిది నెలల క్రితం శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలం బోర్డులు పాతి రక్షించిన స్థలం నేడు ప్రైవేటు అస్థిగా మారిపోయింది. ప్రభుత్వ స్థలానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కబ్జాదారులు ప్లాటుగా మార్చి, కబ్జా చేసిన స్థలంలో యథేచ్ఛగా అక్రమ బోరు వేసి భవన నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నారు. గచ్చిబౌలి సిద్దిక్ నగర్ లో పట్టపగలే యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వేనెంబర్ 135, 136లలో అంజయ్య నగర్, సిద్దిక్ నగర్ బస్తీలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో నాటి ముఖ్యమంత్రి అంజయ్య పేరుమీద సెక్రటేరియట్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ఈ బస్తీలలో భవిష్యత్ అవసరాల కోసం మిగులు భూములను వదిలిపెట్టారు. ఇదే తరహాలో సిద్దిక్ నగర్ బస్తీలో సైతం మిగులు స్థలాలను భవిష్యత్ అవసరాల కోసం వదిలి ఉంచారు. అనంతర కాలంలో ఈ బస్తీ పక్కనే హైటెక్ సిటీ ఏర్పాటు కావడం.. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పుట్టుకు రావడంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీన్ని ఆసరాగా చేస్తున్న కొంతమంది కబ్జాదారులు సిద్దిక్ నగర్ బస్తీలో ఉన్న మిగులు స్థలాలపై కన్నేశారు. సిద్దిక్ నగర్ బస్తీలో ఉన్న ఖాళీ స్థలంలో గత కొన్ని ఏళ్ల క్రితం దర్గాను ఏర్పాటు చేయగా, దర్గాకు అనుకొని ఉన్న ఖాళీ స్థలం






కాలనీ అవసరాలకు ఉపయోగించాలని స్థానికులు భావించారు. కేవలం 100గజాల స్థలం ఉండడంతో సదరు స్థలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని భావించారు. కాగా 2013లో కొంతమంది కబ్జాదారులు సదరు స్థలానికి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి కబ్జాకు ప్రయత్నించారు. ఈ విషయమై స్థానికులు నాటి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో.. రెవెన్యూ అధికారులు సదరు స్థలాన్ని కబ్జా భారీ నుంచి కాపాడి ప్రభుత్వ స్థలం బోర్డు ఏర్పాటు చేశారు. గత సంవత్సరం జూన్ లో సదరు స్థలాన్ని కబ్జాదారులు మరోసారి హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నించగా, స్థానికులు ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు 2023 జూన్ 21వ తేదీన అక్రమ కట్టడాలను కూల్చివేసి, ప్రభుత్వ స్థలం బోర్డులు ఏర్పాటు చేశారు. కాగా ప్రస్తుతం రెవెన్యూ అధికారులు కొత్తవారు రావడంతో కబ్జాదారులు మరోసారి సదురు స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించసాగారు. ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా అక్రమ బోరు వేసి, ప్రహరీ నిర్మాణం చేపట్టి కబ్జా చేశారు. త్వరలో సదరు స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారుల నుండి సరైన స్పందన లేదని వాపోతున్నారు. సిద్దిక్ నగర్ లో ఉన్న మిగులు భూములు పూర్తిగా అన్యాక్రాంతం కాగా మిగిలి ఉన్న భూములనైనా కాపాడి కాలనీ అవసరాల కోసం ఉపయోగించాలని స్థానికులు కోరుతున్నారు.




# 2025 మార్చిలో ఎక్కువమంది కొన్న కారు ఇదే..

**2025 మార్చిలో ఇండియన్ ఆటోమొబైల్ పరిశ్రమలో అత్యధికంగా అమ్ముడైన కారుగా 'హ్యుందాయ్ క్రెటా' రికార్డ్ క్రియేట్ చేసింది. ఇది 18,059 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసిందని హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ప్రకటించింది.**

హ్యుందాయ్ క్రెటా 202425 ఆర్థిక సంవత్సరంలో 1,94,871 యూనిట్ల అమ్మకాలతో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన మూడవ కారుగా నిలిచింది. మొత్తం అమ్మకాల పరంగా ఇది 20 శాతం వృద్ధిని నమోదు చేసింది. క్రెటా ప్రారంభమైనప్పటినుంచి.. ఇప్పటి వరకు అత్యధిక అమ్మకాలు ఇదే కావడం గమనార్హం.

హ్యుందాయ్ కంపెనీ క్రెటా కారును మార్కెట్లో లాంచ్ (2015) చేసి పదేళ్లు పూర్తయ్యాయి. ప్రారంభం నుంచి మంచి అమ్మకాలతో ముందుకు సాగుతున్న క్రెటా కారు.. మొత్తం మూడు ఇంజిన్ ఎంపికలతో లభిస్తుంది. అవి 1.5 లీటర్ పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్, 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్లు.

మొత్తం 10 వేరియంట్లలో అందుబాటులో ఉన్న హ్యుందాయ్ క్రెటా కారు ధరలు రూ. 11.10 లక్షల నుంచి రూ. 20.50 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉన్నాయి. కాగా ఇది ఈ మధ్య కాలంలోనే ఎలక్ట్రిక్ రూపంలో కూడా మార్కెట్లో అడుగు పెట్టింది. ఇది 42 కిలోవాట్, 51.4 కిలోవాట్ బ్యాటరీ ఎంపికలతో లభిస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 17.99 లక్షలు (ఎక్స్ షోరూమ్).




# గోఫస్ట్ లిక్విడేషన్‌కు మార్గం సుగమం

**వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ల కొట్టివేత**

**న్యూఢిల్లీ:** కార్యకలాపాలు నిలిచిపోయిన ఎయిర్‌లైన్స్ సంస్థ 'గోఫస్ట్' లిక్విడేషన్ (ఆస్తుల విక్రయానికి)ను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) కొట్టివేసింది. గోఫస్ట్ లిక్విడేషన్‌కు అనుకూలంగా జనవరి 20న జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) ఢిల్లీ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను అప్పిలేట్ ట్రిబ్యునల్ సమర్థించింది. నాటి ఆదేశాల్లో ఎలాంటి తప్పును తాము గుర్తించలేదని చైర్‌పర్సన్ జస్టిస్ అశోక్ భూషణ్ ఆధ్వర్యంలోని ఎన్‌సీఎల్ఏటీ బెంచ్ వ్యాఖ్యానించింది.

గోఫస్ట్ లిక్విడేషన్ అనుకూల ఉత్తర్వులను బిజీ బీ ఎయిర్‌వేస్, భారతీయ కామ్‌గార్ సేన (ముంబై), కెప్టెన్ అర్జున్ ధానన్ ఎన్‌సీఎల్ఏటీ వద్ద సవాలు చేశారు. డీజీసీఏ లైసెన్స్ సహా విలువైన ఆస్తులున్న గోఫస్ట్‌ను ఉన్నది ఉన్నట్టు స్థితిలో కొనుగోలు చేసేందుకు సమ్మతిస్తూ బిజీ బీ ఎయిర్‌వేస్ దరఖాస్తు సమర్పించింది. ఈజీమై ట్రిప్ ప్రమోటర్ నిశాంత్ పిట్టీ బిజీ బీ ఎయిర్‌వేస్‌లో ప్రధాన వాటాదారుగా ఉన్నారు. కంపెనీ ఆస్తులను విక్రయించేస్తే 5,000 మంది కార్మికులు నష్టపోతారంటూ భారతీయ కామ్‌గార్ సేన తన పిటిషన్‌లో పేర్కొంది.




# ఎల్ఐసీకి ఎలాంటి అనుచిత లబ్ధి అందడం లేదు

**పోటీతో కూడిన మార్కెట్లోనే పనిచేస్తున్నాం యూఎస్ ట్రేడ్ ఏజెన్సీ ఆరోపణలకు ఖండన ప్రభుత్వరంగ దిగ్గజ బీమా సంస్థ ప్రకటన**

న్యూఢిల్లీ: భారత బీమా మార్కెట్లో ఎల్ఐసీ అసమంజసమైన పోటీ ప్రయోజనం పొందుతోందంటూ యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) చేసిన ఆరోపణలను ప్రభుత్వరంగ బీమా సంస్థ తోసిపుచ్చింది. గత 25 ఏళ్లుగా పోటీతో కూడిన మార్కెట్లో 24 ప్రైవేటు బీమా కంపెనీల మాదిరే ఎల్ఐసీ సైతం కార్యకలాపాలు నిర్వహిస్తుస్తోందని స్పష్టం చేసింది.

యూఎస్‌టీఆర్ అభిప్రాయాలు భారత బీమా నియంత్రణలు, ఎల్ఐసీ పనితీరు గురించి సమగ్రంగా అర్థం చేసుకోకుండా చేసినవిగా భావిస్తున్నట్టు పేర్కొంది. ఐఆర్‌డీఏఐ, సెబీ నియంత్రణల పరిధిలో పనిచేస్తూ ప్రభుత్వం నుంచి కానీ, లేదా ఏ ఇతర నియంత్రణ సంస్థ నుంచి ఎలాంటి ప్రత్యేక ప్రయోజనం పొందలేదని వివరించింది. భారత్‌లో ఆర్థిక సేవల విస్తృతికి, పాలసీదారుల ప్రయోజనం విషయంలో ఎల్ఐసీ చేసిన కృషిపై మరింత తటస్థ, వాస్తవిక ప్రశంసను తాము కోరుకుంటున్నట్టు పేర్కొంది.

హామీని ఎప్పుడూ దుర్వినియోగం చేయలేదు.. "ప్రైవేటు బీమా సంస్థల కంటే చాలా మంది కస్టమర్లు ఎల్ఐసీ పాలసీలనే ఎంపిక చేసుకుంటున్నారు. తద్వారా ఎల్ఐసీకి అనుచిత పోటీ ప్రయోజనం లభిస్తోంది" అని అమెరికా ప్రభుత్వ ఏజెన్సీ అయిన యూఎస్‌టీఆర్ తన తాజా నివేదికలో విమర్శించడం గమనార్హం. అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన పాలన, సేవలు, కస్టమర్ల విశ్వాసాన్ని కొనసాగించేందుకు ఎల్ఐసీ కట్టుబడి ఉన్నట్టు సంస్థ ఎండీ, సీఈవో సిద్ధార్థ మహంతి ప్రకటించారు. 1956లో ఎల్ఐసీని ఏర్పాటు చేసినప్పు డు ప్రభుత్వం కల్పించిన హామీ అన్నది.. జాతీయాకరణ ఆరంభ కాలంలో ప్రజా విశ్వాసాన్ని పొందడం కోసమే. అంతేకానీ దీన్ని ఎప్పుడూ మార్కెటింగ్ సాధనంగా ఎల్ఐసీ ఉపయోగించుకుని ప్రయోజనం పొందలేదని ఎల్ఐసీ తెలిపింది

# బంగారం రెండోసారి.. వెండి మూడోసారి..

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు**

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 83,100 వద్ద, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 90,660 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు వరుసగా రూ.900, రూ.980 చొప్పున తగ్గాయి.**

**దేశంలో బంగారం ధరలు మళ్లీ దిగొచ్చాయి. వరుసగా రెండో రోజూ భారీగా తగ్గాయి. గత కొన్ని రోజులుగా ఆగకుండా దూసుకెళ్తున్న పసిడి ధరలు నిన్నటి రోజున భారీగా తగ్గి ఉపశమనం ఇచ్చాయి. నేడు కూడా అదే తగ్గుదలను కొనసాగించాయి.**

బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చు తగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం.



**ఇతర ప్రాంతాల్లో..**
దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.90,810 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.83,250 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.980, రూ.900 చొప్పున తగ్గుదలను నమోదు చేశాయి.

చైన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 83,100 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 90,660 వద్దకు వచ్చాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.900, రూ.980 చొప్పున క్షీణించాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.

**వెండి భారీ పతనం**
దేశవ్యాప్తంగా వెండి ధరలు నేడు భారీగా పతనమయ్యాయి. క్రితం రోజుతో పోలిస్తే వెండి ధర కేజీకి రూ.5000 క్షీణించింది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ రూ.1,03,000 వద్ద ఉండగా ఢిల్లీలో రూ. 94,000 వద్దకు దిగివచ్చింది.

# ఆ పాన్ కార్డులకు కొత్త డెడ్‌లైన్..

**wపాన్ కార్డులకు సంబంధించి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు కొత్త డెడ్‌లైన్‌ను ప్రకటించింది. ఆధార్ ఎల్‌రోల్మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డులు పొందినవారందరూ వచ్చే డిసెంబర్ 31 లోగా దానిని తమ ఒరిజినల్ ఆధార్ నంబర్‌తో భర్తీ చేసుకోవాలని ప్రభుత్వం కోరింది.**

సీబీడీటీ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. 2024 అక్టోబర్ 1 లేదా అంతకుముందు తమ ఆధార్ దరఖాస్తు నమోదు ఐడీని ఇచ్చి పాన్ కార్డులు వారందరూ తమ ఆధార్ నంబర్‌ను 2025 డిసెంబర్ 31 లోగా ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలి. ఈ నోటిఫికేషన్ ఏప్రిల్ 3న విడుదలైంది. అయితే సదరు పాన్‌కార్డుదారులు తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను శాఖకు ఎలా తెలియజేయాలన్న దానిపై మాత్రం స్పష్టత లేదు.

**ఆధార్-పాన్ లింకింగ్ లాగేనా?**
నిర్దిష్ట పాన్ హోల్డర్లు ఆధార్ సంఖ్యను ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయడానికి పాన్‌ఆధార్ లింకింగ్ పద్ధతిని ఉపయోగించవచ్చంటున్నారు ట్యాక్స్‌మన్.కామ్ అడ్వైజరీ అండ్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ నవీన్ వాధ్వా. పాన్ హోల్డర్లు ఈఫైలింగ్ పోర్టల్‌ను సందర్శించి పాన్‌ఆధార్ లింకింగ్ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందన్నారు. నిర్దేశిత పాన్ హోల్డర్లు పాన్‌ఆధార్ లింక్ చేస్తే ఎలాంటి పెనాల్టీ వర్తించదని భావిస్తున్నారు. అయితే, దీని గురించి ఆదాయపు పన్ను శాఖ నుంచి మరింత స్పష్టత వస్తే ఇలాంటి పాన్ హోల్డర్లకు ఉపయోగపడుతుందన్నారు.

మరో ప్రత్యామ్నాయ మార్గంలో పన్ను చెల్లింపుదారులు ఎన్ఎస్‌డీఎల్ ఈగవ్ లేదా యూటీఐఐటీఎస్ఎల్ నిర్దేశిత పాన్ సేవా కేంద్రాన్ని సందర్శించి పాన్ కార్డు, ఆధార్ కార్డు, నిర్దేశిత రుసుము కాపీతో పాటు నిర్దేశిత ఫారాన్ని నింపవచ్చని ట్యాక్స్ కన్సల్టింగ్ సంస్థ భూటా షా అండ్ కో ఎల్ఎల్‌పీ పార్టనర్ స్నేహ పాధియార్ చెబుతున్నారు. సర్వీస్ సెంటర్లో బయోమెట్రిక్ ద్వారా కూడా ఆధార్‌ను ధృవీకరించవచ్చని, పాన్, ఆధార్ డేటాలో పొంతన లేకపోతే బయోమెట్రిక్ అథెంటికేషన్ తప్పనిసరి అని తెలియజేశారు.ప్రస్తుతం, పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడానికి పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఎందుకంటే పాన్‌ఆధార్ లింక్ కోసం సాధారణ పాన్ హోల్డర్లకు గడువు 2023 జూన్ 30తో ముగిసింది. అందువల్ల పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయని ఏ పాన్ హోల్డర్ అయినా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అయితే కేవలం ఆధార్ ఎన్‌రోల్మెంట్ ఐడీని ఉపయోగించి పాన్ కార్డు పొందినవారు ఆ సమయంలో ఒరిజినల్ ఆధార్ నంబర్ లేదు కాబట్టి గడువులోగా రెండింటినీ లింక్ చేయలేరు. కాబట్టి, ఈ పాన్ హోల్డర్లకు ఇప్పుడు ఈ పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం నుండి మినహాయింపు ఇవ్వాలి.




**డిసెంబర్ 31 తర్వాత ఏమి జరుగుతుంది?**

**పాన్ హోల్డర్లు తమ ఆధార్ నంబర్‌ను 2025 డిసెంబర్ 31 లోగా లేదా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మరేదైనా తేదీలోగా ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే, పాన్ హోల్డర్లు తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను శాఖకు అందించడంలో విఫలమైతే ఏమి జరుగుతుందో మాత్రం పేర్కొనలేదు. గడువు తేదీలోగా ఆదాయపు పన్ను శాఖకు ఆధార్ నంబర్ తెలియజేయకపోతే 2026 జనవరి 1 నుంచి పాన్ పనిచేయకపోవచ్చు. అయితే ఈ విషయంలో ఆదాయపు పన్ను శాఖ నుంచి మరింత స్పష్టత వస్తే బాగుంటుందని వాధ్వా పేర్కొన్నారు.**

# భారత్ సార్వభౌమత్వం నిలుపుకోవాలి

**పశ్చిమ దేశాల సాంకేతికతల కాలనీగా మారొద్దు స్టార్టప్ మహాకుంభ్‌లో నితి ఆయోగ్ సీఈవో అమితాబ్**

**న్యూఢిల్లీ:** భారత్ తన సార్వభౌమత్వాన్ని నిలుపుకోవాలని నితి ఆయోగ్ సీఈవో, జీ20 షెర్పా అమితాబ్ కాంత్ వ్యాఖ్యానించారు. పశ్చిమ దేశాల సాంకేతికతల కాలనీగా మారొద్దంటూ స్టార్టప్ మహాకుంభ్ ప్రసంగంలో సూచించారు. తెలివైన.. చౌక ఆవిష్కరణల ఆవశ్యకత ఉన్నట్లు నొక్కి చెప్పారు. పశ్చిమ దేశాల మోడళ్లను అవలంబించడంవల్ల దేశీ సంప్రదాయాలు, సంస్కృతి, గుర్తింపులను కోల్పోతామని అభిప్రాయపడ్డారు. ఆధునిక సాంకేతికతలలో దేశ సార్వభౌమత్వాన్ని కొనసాగించవలసి ఉన్నట్లు పేర్కొన్నారు.

ముందుండి నడిపించడంలో పశ్చిమ దేశాల లేదా ప్రపంచంలోని ఏ ఇతర ప్రాంతాల కాలనీగా మారకూడదని వ్యాఖ్యానించారు. అతితక్కువ ఇంధన వినియోగం, తక్కువ వ్యయాలతోకూడిన చురుకైన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉన్నట్లు తెలియజేశారు. పశ్చిమ ప్రభావానికి లోనుకాకుండా సొంత డేటా ఆధారంగా దేశ సార్వభౌమత్వానికి అనుగుణమైన మోడళ్లను ఆవిష్కరించవలసి ఉన్నట్లు వివరించారు. 22 ప్రాంతీయ భాషలుగల దేశ భిన్నత్వానికి అనుగుణంగా వివిధ భాషల ఏఐ మోడళ్లకు తెరతీయవలసి ఉన్నట్లు తెలియజేశారు. తద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం సేవలు అందించగలుగుతామని సూచించారు.




**స్వీయనియంత్రణ**
స్టార్టప్‌లు భారీ కార్పొరేట్లుగా ఎదగాలంటే స్వీయనియంత్రణకుతోడు.. సుపరిపాలనకు చోటు ఇవ్వాలని అమితాబ్ కాంత్ తెలియజేశారు. ఒకప్పుడు స్టార్టప్‌గా ప్రారంభమై భారీ మల్టీనేషనల్ ఐటీ దిగ్గజంగా అవతరించిన ఇన్ఫోసిస్‌ను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. నైతిక పాలన, ఆడిట్లు, పటిష్ట ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సహా స్వీయనియంత్రణ స్టార్టప్‌లకు కీలకమని వివరించారు. కాంత్ శుక్రవారం ఫిన్‌టెక్ పరిశ్రమకు స్వీయనియంత్రణ సంస్థ (ఎస్ఆర్వో) అయిన ఇండియా ఫిన్‌టెక్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్) ను ప్రారంభించారు.

ఎస్ఆర్వో- ఫిన్‌టెక్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఎస్ఆర్వోఎఫ్‌టీ-డీఎఫ్)గా పేర్కొనే సంస్థ ఆవిర్భావం సందర్భంగా ప్రతిపాదిత ఎస్ఆర్వో బోర్డులో ఇప్పటికే 100మంది సభ్యులున్నట్లు వెల్లడించారు. డిజిటల్ లెండింగ్ పేమెంట్స్, వెల్త్‌టెక్, ఇన్సూర్‌టెక్, అకౌంట్ అగ్రిగేషన్‌సహా డెఫీ, వెబ్3 తదితర వర్ధమాన టెక్నాలజీల నుంచి సభ్యులు చేరినట్లు పేర్కొన్నారు. పరిశ్రమకు ప్రమాణాలు నెలకొల్పడంలో ఎస్ఆర్వో కీలకపాత్ర పోషించనున్నట్లు తెలియజేశారు. నియంత్రణ సంస్థలు, ఫిన్‌టెక్ కంపెనీల మధ్య వారధిగా వ్యవహరించనున్నట్లు వివరించారు.

**విమర్శించడం సులభం**
దేశీ స్టార్టప్ కమ్యూనిటీ గ్రోసరీ డెలివరీలు, ఐస్‌క్రీమ్, చిప్స్ తయారీ నుంచి దృష్టి మరల్చాలని వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో పలువురు ఎంట్రప్రెన్యూర్స్ స్పందించారు. సెమీకండక్టర్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఏఐ తదితర హైటెక్ రంగాలపై దృష్టి పెట్టాలని స్టార్టప్ మహాకుంభ్ సందర్భంగా గోయల్ సూచించిన సంగతి తెలిసిందే. ప్రధానంగా లోతైన సాంకేతిక నైపుణ్యాలు ప్రదర్శిస్తున్న యూఎస్, చైనాతో పోల్చి దేశీ కన్జూమర్ ఇంటర్నెట్ స్టార్టప్‌లను విమర్శించడం సులభమేనని పీయూష్ గోయల్ వ్యాఖ్యలపై జెప్టో సీఈవో ఆదిత్ పలీచా లింక్‌డ్ఇన్ పోస్ట్‌లో వ్యాఖ్యానించారు. నిండా మూడున్నరేళ్ల వయసుకూడా లేని జెప్టో ప్రస్తుతం సుమారు 1.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

క్విక్‌కామర్స్ సంస్థలు ఉద్యోగాలు సృష్టిస్తున్నాయని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకట్టుకుంటున్నాయని తెలియజేశారు. ఇంటర్నెట్ కన్జూమర్ కంపెనీలు టెక్నాలజీ ఆధారిత ఆవిష్కరణకు తెరతీస్తున్నట్లు తెలియజేశారు. మంత్రి వ్యాఖ్యలు వేలెత్తి చూపడం అనికాకుండా.. ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులకు సవాళ్లు విసురుతున్నట్లు జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు పేర్కొన్నారు. మంత్రులు విశ్వాసాన్ని ఉంచాలని, డీప్‌టెక్ స్టార్టప్‌లకు సహాయసహకారాలు అందించాలని, సమస్యలను తొలగించాలని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ పాయ్ సూచించారు. చైనాతో పోలిక సరికాదని, పరిశ్రమ దేశీయంగా సైతం చిన్నస్థాయిలో స్టార్టప్ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్నట్లు పేర్కొన్నారు. గత కొద్ది నెలల్లో పలు డీప్‌టెక్ కంపెలతో సమావేశమైనట్లు షాదీ.కామ్ వ్యవస్థాపకుడు అనుపమ్ మిట్టల్ తెలిపారు.



# మర్చిపోలేని సంఘటన బయటపెట్టిన మిల్కీబ్యూటీ

హీరోయిన్ తమన్నా పేరు చెప్పగానే తెలుగు, తమిళ, హిందీలో బోలెడన్ని సినిమాలు గుర్తొస్తాయి. టీనేజీలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. తాజాగా నటిగా 20 ఏళ్లు పూర్తి చేసుకుంది. తమన్నా నటించిన లేటెస్ట్ మూవీ ఓదెల 2 .. విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది.

'ఇండస్ట్రీలోకి వచ్చి అప్పడే 20 ఏళ్లు అవుతోంది. ఎంతో సంతోషంగా ఉంది. నటిగా కెరీర్ మొదలుపెట్టినప్పడు ఇంతవరకు వస్తానని అనుకోలేదు. అయితే నాకు 21 ఏళ్లున్నప్పడు జరిగిన సంఘటనని మాత్రం అస్సలు మర్చిపోలేను. పుట్టినరోజు అని ఇంట్లోనే ఉన్నా. అలా న్యూస్ పేపర్స్ తిరగేస్తుంటే.. తమిళంలో నం.1 నటి అనే నా గురించి ఆర్టికల్ ఉంది. ఇది చూసేసరికి భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నాను. నటించడం ఓ బాధ్యతగా తీసుకున్నాను. ఈ స్థాయికి చేరుకున్నాను' అని తమన్నా చెప్పకొచ్చింది.

సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో తీసిన ఓదెల 2 సినిమాలో శివశక్తి పాత్రలో తమన్నా నటించింది. ఏప్రిల్ 17న రిలీజయ్యే ఈ మూవీపై అంచనాలు బాగానే ఉన్నాయి. మరి మిల్కీబ్యూటీ హిట్ కొడుతుందో లేదో చూడాలి?



# కారులో తిరగ్గలనా అనుకున్నాను

"నేను నటించిన 'హృదయ కాలేయం' విడుదలై పదకొండేళ్లయింది. ఇన్నేళ్లలో హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించాను. ఈ నెల 25న 'సోదరా' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను. మరో రెండు సినిమాలు కూడా రిలీజ్‌కు సిద్ధంగా ఉన్నాయి" అని సంపూర్ణేష్ బాబు తెలిపారు. సాయి రాజేశ్ నీలం స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'హృదయ కాలేయం'. ఈ మూవీ ద్వారా సంపూర్ణేష్ బాబు హీరోగా పరిచయమయ్యారు.

2014 ఏప్రిల్ 4న ఈ చిత్రం విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ మూవీ 11వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సంపూర్ణేష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ– ''నరసింహాచారిగా చిన్న పల్లెటూరి నుంచి వచ్చిన నన్ను 'హృదయ కాలేయం'తో సంపూర్ణేష్ బాబుగా మార్చిన సాయి రాజేశ్ అన్నకు రుణపడి ఉంటాను. ఈ మూవీ టైమ్‌లో డైరెక్టర్ రాజమౌళిగారు చేసిన ట్వీట్ వల్ల నాకెంతో గుర్తింపు దక్కింది.

'హృదయ కాలేయం' టైమ్‌లో సందీప్ కిషన్ అన్న, మారుతి, తమ్మారెడ్డి భరద్వాజగార్లు ఎంతో సపోర్ట్ చేశారు. నా జీవన విధానానికి, 'బిగ్ బాస్' పరిస్థితికి సరిపోక ఆ షోలో ఉండలేకపోయాను. నా సంపాదనలో కొంత విరాళంగా ఇవ్వడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోంది. కనీసం కారులో తిరగ్గలనా? అనుకున్న నన్ను విమానంలో తిరిగేలా చేశారు సాయి రాజేశ్ అన్న'' అని తెలిపారు.



# వారియర్ లుక్‌లో రష్మిక.. పాటతో ఆకట్టుకున్న విజయ్ దేవరకొండ!

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు.

ఈ రోజు (ఏప్రిల్ 5)రష్మిక బర్త్ డే సందర్భంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా నుంచి విశెస్ చెబుతూ కొత్త పోస్టర్, టీజర్ సాంగ్ 'రేయి లోలోతుల' రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో రష్మిక వారియర్ లుక్ లో గన్, కత్తితో పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. 'రేయి లోలోతుల' పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. విజయ్ దేవరకొండ, హేషమ్ అబ్దుల్ వాహబ్, చిన్మయి శ్రీపాద ఆకట్టుకునేలా పాడారు.

ఈ పాటలో వచ్చే పోయెమ్ ను డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ రాశారు. 'రేయి లోలోతుల' పాట ఎలా ఉందో చూస్తే 'రేయి లోలోతుల సితార, జాబిలి జాతర, కన్నులలో వెన్నెలలే కురిసే, మదిమోసే తలవాకిట తడిసే, యెద జారెనే మనసు ఊగెనే, చెలి చెంతలో జగ మాగెనే, యెద జారెనే మనసా..' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో ఉన్న "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# ఏఐ కూడా ఊహించలేదుగా...



శ్రీవిష్ణు హీరోగా, కేతికా శర్మ, ఇవాన హీరోయిన్లుగా నటించిన చిత్రం 'సింగిల్'. కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ సినిమా మే 9న రిలీజ్ కానుంది.

విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి 'శిల్పి ఎవరో...' అంటూ సాగే తొలిపాటను విడుదల చేశారు. ఈపాటకి శ్రీమణి సాహిత్యం అందించగా, యాజిన్ నిజార్‌పాడారు. 'ఏఐ కూడా ఊహించలేదుగా ఇంత అందాన్ని ఏం చెప్పినా' అనే పల్లవితో ఈపాట ఆరంభం అవుతుంది. ''తన జీవితంలోని ఇద్దరమ్మాయిల (కేతిక, ఇవానా) అందంపై శ్రీవిష్ణు ప్రశంసలు కురిపిస్తూ ఈపాట సాగుతుంది'' అని యూనిట్ పేర్కొంది.

# సాయి పల్లవి పొట్టి దుస్తులు ఎందుకు ధరించదో తెలుసా?



ఇండస్ట్రీలో హీరోయిన్‌గా రాణించాలంటే.. స్కిన్ షో కచ్చితంగా చేయాల్సిందేనా? పొట్టి దుస్తులు ధరించి.. తెరపై అందాలను ప్రదర్శిస్తేనే 'స్టార్' హోదా వస్తుందా? అంటే కాదని బల్లగుద్ది చెప్పొచ్చు. 'నీకేం తెలుసు..'ఎక్స్‌పోజింగ్'చేస్తేనే సినిమా చాన్స్‌లు వస్తాయట' అని ఎవరైనా అంటే.. వారికి సాయి పల్లవి గురించి చెప్పండి. గ్లామర్ షోకి దూరంగా ఉంటూ కేవలం నటనతోనే కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న నేచురల్ బ్యూటీ సాయి పల్లవి. సంప్రదాయ దుస్తులతోనే నటించి 'స్టార్' హీరోయిన్‌గా ఎదిగింది. అలా అని గ్లామర్ షో చేస్తున్నవారిని తప్పు పట్టడం లేదు. కానీ గ్లామర్ షో చేస్తేనే స్టార్ హోదా వస్తుందనుకోవడంలో నిజం లేదని సాయి పల్లవి నిరూపించింది.
నెటిజన్స్ పెట్టిన కామెంట్స్ చూసి తనకే ఎలాగో అనిపించి.. ఇకపై పొట్టి దుస్తులు ధరించ కూడదని నిర్ణయం తీసుకుందట. ఈ విషయాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పింది సాయి పల్లవి. అంతేకాదు ఎంత పెద్ద సినిమా అయినా సరే.. అసౌకర్యంగా ఉండే దుస్తులు ధరించకూడదని ఫిక్స్ అయినట్లు చెప్పకొచ్చింది.




# పంజాబ్‌పై రాజస్థాన్ రాయల్స్ విజయం

**ఐపీఎల్ 18లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో 50 పరుగుల తేడాతో విజయం సాధించింది.**

**చంఢీగడ్**: ఐపీఎల్ 18 సీజన్‌లో హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన పంజాబ్ కింగ్స్ కు రాజస్థాన్ రాయల్స్ షాక్ ఇచ్చింది. పంజాబ్‌పై రాజస్థాన్ 50 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో పంజాబ్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులే చేసింది. ఆ జట్టు బ్యాటర్లలో నేహాల్ వధేరా (62) మాత్రమే రాణించాడు. మ్యాక్స్‌వెల్ (30) పరుగులు చేశాడు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (17), శ్రేయస్ అయ్యర్ (10), శశాంక్ (10*) పరుగులు చేశారు. ప్రియాంశ్ ఆర్య డకౌట్ కాగా.. స్టాయినిస్ (1), సుర్యాంశ్ షెడ్గే (2) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 3, సందీప్ శర్మ 2, మహీశ్ తీక్షణ 2, కుమార్ కార్తికేయ, వానిందు హసరంగ చెరో వికెట్ తీశారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (67; 45 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఈ సీజన్‌లో తొలిసారి హాఫ్ సెంచరీ బాదాడు. చివర్లో రియాన్ పరాగ్ (43*; 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. కెప్టెన్ సంజు శాంసన్ (38; 26 బంతుల్లో 6 ఫోర్లు) రాణించాడు. నితీష్ రాణా (12), హెట్‌మయర్ (20), ధ్రువ్ జురెల్ (13*; 5 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, అర్ష్‌దీప్, మార్కో యాన్సెన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## రాణించిన యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్..

# పంజాబ్ టార్గెట్ 206

**ఐపీఎల్ 2025లో భాగంగా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది.**

**చంఢీగడ్:** ఐపీఎల్ 2025లో భాగంగా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (67; 45 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఈ సీజన్‌లో తొలిసారి హాఫ్ సెంచరీ బాదాడు. చివర్లో రియాన్ పరాగ్ (43*; 25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. కెప్టెన్ సంజు శాంసన్ (38; 26 బంతుల్లో 6 ఫోర్లు) రాణించాడు. నితీష్ రాణా (12), హెట్‌మయర్ (20), ధ్రువ్ జురెల్ (13*; 5 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) పరుగులు చేశారు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, అర్ష్‌దీప్, మార్కో యాన్సెన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

జైస్వాల్, శాంసన్ రాజస్థాన్‌కు శుభారంభం అందించారు. ఈ జోడీ తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించింది. యాన్సెన్ వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో జైస్వాల్ వరుసగా రెండు సిక్స్‌లు బాదాడు. మరోవైపు, శాంసన్ నిలకడగా బౌండరీలు రాబట్టాడు. 10 ఓవర్లకు రాజస్థాన్ వికెట్ నష్టపోకుండా 85 పరుగులు చేసింది. ఫెర్గూసన్ వేసిన 11వ ఓవర్‌లో శాంసన్.. శ్రేయస్‌కు క్యాచ్ ఇచ్చాడు. చాహల్ వేసిన 12వ ఓవర్‌లో జైస్వాల్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ (40 బంతుల్లో) అందుకున్నాడు. స్టాయినిస్ బౌలింగ్‌లో వరుసగా సిక్స్, ఫోర్ కొట్టిన యశస్వి.. ఫెర్గూసన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. నితీశ్ రాణాను మార్కో యాన్సెన్ వెనక్కి పంపాడు. 15 ఓవర్లకు రాజస్థాన్ 142/3తో నిలవగా.. తర్వాత రియాన్ పరాగ్, హెట్‌మయర్ దూకుడు పెంచారు. అర్ష్‌దీప్ బౌలింగ్‌లో పరాగ్ రెండు ఫోర్లు కొట్టాడు. ఫెర్గూసన్ వేసిన 17వ ఓవర్‌లో హెట్‌మయర్ సిక్స్ బాదాడు. యాన్సెన్ వేసిన 18వ ఓవర్‌లో పరాగ్ వరుసగా రెండు సిక్సర్లు బాదేశాడు. అర్ష్‌దీప్ వేసిన 19వ ఓవర్‌లో హెట్‌మయర్.. మ్యాక్స్‌వెల్‌కు క్యాచ్ ఇచ్చాడు.



# చెన్నై-ఢిల్లీ మ్యాచ్.. ధోనీ కోసం స్టేడియంకు ఎవరు వచ్చారో తెలుసా..?

**చెపాక్ స్టేడియంలో జరుగుతోన్న ఐపీఎల్ మ్యాచ్‌లో ఆసక్తికర సందర్భం ఒకటి చోటుచేసుకుంది.**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ రసవత్తరంగా సాగుతోంది. శనివారం చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ దిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ సందర్భంగా ఒక అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎప్పుడూ పెద్దగా బయట కనిపించని సీఎస్కే స్టార్ ఎంఎస్ ధోనీ తల్లిదండ్రులు స్టేడియానికి వచ్చి, మ్యాచ్ వీక్షిస్తున్నారు. ఆ దృశ్యాలు ఇప్పుడు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి.

ధోనీ తల్లిదండ్రులు పాన్‌సింగ్, దేవకీదేవీ. మ్యాచ్‌లు చూసేందుకు ఎప్పుడు రాని వారు ఇలా కనిపించడంతో మహేంద్రుడి రిటైర్‌మెంట్ అంశంపై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. గత సీజన్‌లోనూ ఇదే తరహా మాటలు వినిపించిన సంగతి తెలిసిందే. అవి విని అలసిపోయిన అభిమానుల్లో జోష్ నింపుతూ ధోనీ 18వ సీజన్‌లోనూ ఆడుతున్నాడు. అయితే ఇప్పుడు వీరు కనిపించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లయింది. అయితే ఈ అంశంపై ఇటీవల ధోనీ మాట్లాడుతూ.. ''చెన్నై సూపర్ కింగ్స్ ఇది నా ఫ్రాంచైజీ. సీఎస్కే తరఫున మరింతకాలం ఆడాలని అనుకుంటున్నా. ఒకవేళ నేను వీల్‌ఛైర్‌లో ఉన్నాసరే నన్ను లాక్కెళ్లిపోతారు'' అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.



మహేంద్ర సింగ్ ధోనీ.. చివరి సారిగా చెన్నైకి 2023లో కెప్టెన్సీ చేశాడు. ఆ సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. ఐదు సార్లు టైటిల్ అందించి.. ఎక్కువ సార్లు టైటిల్ గెలిచిన ముంబయి సరసన చెన్నైని నిలిపాడు. ఆ తర్వాత సీజన్ నుంచి రుతురాజ్ గైక్వాడ్ సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. సొంతమైదానం చెన్నైలో దిల్లీ క్యాపిటల్‌స్‌తో జరిగే మ్యాచ్‌కు ధోనీ కెప్టెన్సీ వహించే అవకాశాలున్నట్లు కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. గాయం కారణంగా దిల్లీతో మ్యాచ్‌కు రుతురాజ్ దూరమవుతాడని వాటి సారాంశం. రుతురాజ్ మైదానంలో కనిపించడంతో వాటన్నింటికీ చెక్ పడింది.






# దిల్లీ హ్యాట్రిక్ విజయం.. చెన్నై హ్యాట్రిక్ ఓటమి

**ఐపీఎల్-18 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. దిల్లీతో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే 25 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.**

**చెన్నై:**
ఐపీఎల్ 18 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో చెన్నైపై దిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. 184 పరుగుల లక్ష్యఛేదనలో సీఎస్కే 158/5 స్కోరుకే పరిమితమైంది. విజయ్ శంకర్ (69*; 54 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే పోరాడాడు. రచిన్ రవీంద్ర (3), డేవాన్ కాన్వే (13), రుతురాజ్ గైక్వాడ్ (5), శివమ్ దూబె (18), రవీంద్ర జడేజా (2) పరుగులు చేశారు. ఎంఎస్ ధోనీ (30; 26 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) నాటౌట్‌గా నిలిచాడు. దిల్లీ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ 2, మిచెల్ స్టార్క్, ముకేశ్ కుమార్, కుల్‌దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. దిల్లీకి ఇది వరుసగా మూడో విజయం కాగా.. చెన్నైకి హ్యాట్రిక్ ఓటమి. దిల్లీ జట్టు 15 ఏళ్ల తర్వాత చెన్నైలో సీఎస్కేను ఓడించడం విశేషం.

టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన దిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (77; 51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకంతో అదరగొట్టాడు. అభిషేక్ పొరెల్ (33; 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అక్షర్ పటేల్ (21; 14 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), సమీర్ రిజ్వీ (20; 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ (22*; 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీశా పతిరన చెరో వికెట్ తీశారు.

## తిలక్ వర్మ 'రిటైర్డ్ ఔట్'పై విమర్శలు..

# పాండ్య స్పందనిదే!

**కీలక సమయంలో దూకుడుగా ఆడే బ్యాటర్‌ను రిటైర్‌ఔట్ అంటూ డగౌట్‌కు పంపించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.**

ఐపీఎల్ చరిత్రలో రిటైర్ ఔట్ అయిన నాలుగో బ్యాటర్‌గా ముంబయి ప్లేయర్ తిలక్ వర్మ నిలిచాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్‌స్‌తో మ్యాచ్‌లో అతడు 23 బంతుల్లో 24 పరుగులు మాత్రమే చేశాడు. పరుగులు చేసేందుకు ఇబ్బందిపడ్డాడు. దీంతో అతడిని రిటైర్ ఔట్ చేయించి మిచెల్ సాంట్నర్‌ను ఆడించింది. అప్పటికి ముంబయి ఇండియన్స్ విజయానికి 7 బంతుల్లో 24 పరుగులు అవసరం. చివరికి 11 పరుగులు మాత్రమే చేసిన ముంబయి 12 పరుగుల తేడాతో ఓడింది. తిలక్ వర్మ రిటైర్ ఔట్ నిర్ణయం వెనక ఏం జరిగిందో కెప్టెన్ హార్దిక్ పాండ్య వెల్లడించాడు.

**అంచనాలు ఎక్కువ.. ఆట తక్కువ!**
''ఇలాంటివి క్రికెట్‌లో అప్పుడప్పుడు జరుగుతుంటాయి. ఆ సమయంలో భారీగా హిట్టింగ్ చేయాల్సిన అవసరం ఉంది. కొన్నిసార్లు మనం అనుకొన్నట్లుగా జరగదు. అంతకుముందు దూకుడుగా ఆడినా సరే కలిసిరానప్పుడు హిట్టింగ్ చేయలేం. చివరికి ఈ మ్యాచ్‌లోనూ మేం ఓడిపోయాం. బ్యాటింగ్‌లో వైఫల్యం కనిపించింది. ఎప్పుడైనా సరే మేం జట్టుగానే గెలుస్తాం. జట్టుగానే ఓడిపోతుంటాం. ఇక్కడ ఎవరినీ వేలెత్తి చూపించాల్సిన అవసరం లేదు. పరాజయానికి మొత్తం బ్యాటింగ్ యూనిట్‌దే బాధ్యత. కెప్టెన్‌గా నాదీ బాధ్యతే. ఓడినప్పుడు చాలా నిరుత్సాహం ఎదురవుతుంది. నిజాయతీగా మాట్లాడుకోవాలంటే ఈ వికెట్ మీద అదనంగా మేం 15 పరుగుల వరకు ఇచ్చాం'' అని పాండ్య వెల్లడించాడు.



**ఐదు వికెట్ల ప్రదర్శనపై.**

''నేనెప్పుడూ నా బౌలింగ్‌ను ఆస్వాదిస్తూనే ఉంటా. నా వద్ద మరిన్ని ఆప్షన్లు ఉన్నాయని అనుకోవడం లేదు. పిచ్‌ను అర్థం చేసుకొని బంతులేసేందుకు ప్రయత్నిస్తా. కేవలం వికెట్లను పడగొట్టేందుకే ప్రయత్నించను. డాట్ బాల్స్ వేయడం వల్ల ప్రత్యర్థి బ్యాటర్లు రిస్క్ తీసుకొనే అవకాశం ఉంటుంది. నాణ్యమైన క్రికెట్ ఆడితే చాలు. స్మార్ట్‌గా బౌలింగ్ చేయాలి. బ్యాటింగ్‌లోనూ అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఇది సుదీర్ఘమైన టోర్నీ. కొన్ని విజయాలు వస్తే మళ్లీ లయలోకి వచ్చేస్తాం'' అని హార్దిక్ తెలిపాడు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబయి 191 పరుగులకే పరిమితమైంది. హార్దిక్ (28 పరుగులు: 16 బంతుల్లో) చివరివరకూ క్రీజ్‌లో ఉన్నా జట్టును గెలిపించలేకపోయాడు.